https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూఁ...అగ్హూఁ... అన్నట్లు; గటర్ గ్హూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 77. అల్ ముర్సలాత్ 77. సూరతుల్ ముర్సలాత్ ٧٧ سُوْرَةُ الْمُرْسَلٰتِ مَكِّيَّةٌ

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 నిరాఘాటంగా (ఒకదాని తరువాత ఒకటి) పంపబడే గాలుల సాక్షిగా! | వల్ ముర్సలాతి ఉర్ఫా (1) | وَالْمُرْسَلٰتِ عُرْفًا ۙ﴿١﴾ |
| 2 మరి ప్రచండ వేగంతో వీచే పెనుగాలుల సాక్షిగా! | ఫల్ ఆస్వీఫాతి అస్వ్ఫా (2) | فَالْعٰصِفٰتِ عَصْفًا ۙ﴿٢﴾ |
| 3 మేఘాలను లేపి చెల్లాచెదురు చేసే గాలుల సాక్షిగా! | వన్ నాషిరాతి నష్రా (3) | وَّالنّٰشِرٰتِ نَشْرًا ۙ﴿٣﴾ |
| 4 మరి (సత్యాసత్యాలను) వేరుపరచే వా(టి)రి సాక్షిగా! | ఫల్ ఫారికాతి ఫర్కా (4) | فَالْفٰرِقٰتِ فَرْقًا ۙ﴿٤﴾ |
| 5 జ్ఞాపికను తీసుకువచ్చే దూతల సాక్షిగా! | ఫల్ ముల్కియాతి జిక్రా (5) | فَالْمُلْقِيٰتِ ذِكْرًا ۙ﴿٥﴾ |
| 6 సాకులు లేకుండా చేయటానికి, హెచ్చరించటానికి. | ఉజ్రన్ ఔ నుజ్రా (6) | عُذْرًا اَوْ نُذْرًا ۙ﴿٦﴾ |
| 7 ఏ విషయం గురించి మీకు వాగ్దానం చేయబడుతున్నదో అది వచ్చి తీరుతుంది. | ఇన్నమా తూఅదూన ల వాకిఅ్ (7) | اِنَّمَا تُوْعَدُوْنَ لَوَاقِعٌ ؕ﴿٧﴾ |
| 8 నక్షత్రాలు కాంతిహీనం అయిపోయినప్పుడు...... | ఫ ఇజన్ నుజూము త్సుమిసత్ (8) | فَاِذَا النُّجُوْمُ طُمِسَتْ ۙ﴿٨﴾ |
| 9 ఆకాశం బద్దలైపోయినప్పుడు... | వ ఇజస్ సమాఉ ఫురిజత్ (9) | اِذَا السَّمَآءُ فُرِجَتْ ۙ﴿٩﴾ |
| 10 పర్వతాలు తునాతునకలుగా చేసి ఎగుర వేయబడినప్పుడు.... | వ ఇజల్ జిబాలు నుసిఫత్ (10) | وَاِذَا الْجِبَالُ نُسِفَتْ ۙ﴿١٠﴾ |
| 11 ప్రవక్తలందరూ నిర్ధారిత సమయంలో హాజరుపరచబడినప్పుడు... | వ ఇజర్ రుసులు ఉక్కితత్ (11) | وَاِذَا الرُّسُلُ اُقِّتَتْ ؕ﴿١١﴾ |
| 12 ఏ రోజు కోసం (వారందరిని) వాయిదా వేసినట్టు?! | లి అయ్యి యౌమిన్ ఉజ్జిలత్ (12) | لِاَيِّ يَوْمٍ اُجِّلَتْ ؕ﴿١٢﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ̣ — అ̣ ఇ̣ ఈ̣ ఉ̣ ఊ̣ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ — 'Zoo' లోని 'Z'మాదిరి. | ظ / జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 13 తీర్పుదినం కోసం! | లి యౌమిల్ ఫస్వ్ల్ (13) | لِيَوْمِ الْفَصْلِ ﴿١٣﴾ |
| 14 తీర్పు దినమేమిటో నీకేం తెలుసు? | వమా అద్‌రాక మా యౌముల్ ఫస్వ్ల్ (14) | وَمَا أَدْرَاكَ مَا يَوْمُ الْفَصْلِ ﴿١٤﴾ |
| 15 ధిక్కార వైఖరిని అవలంబించే వారికి ఆ రోజు వినాశం ఖాయం. | వైలుయ్ం యౌమఇజిల్ లిల్ ముకజ్జిబీన్ (15) | وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿١٥﴾ |
| 16 ఏమిటి, మేము పూర్వీకులను అంతమొందించలేదా? | అ లమ్ నుహ్‌లికిల్ అవ్వలీన్ (16) | أَلَمْ نُهْلِكِ الْأَوَّلِينَ ﴿١٦﴾ |
| 17 మరి మేము వారి తర్వాత వెనుకటి తరాల వారిని తీసుకు వచ్చాము. | త్సుమ్మ నుత్‌బిఉ̣హుముల్ ఆఖిరీన్ (17) | ثُمَّ نُتْبِعُهُمُ الْآخِرِينَ ﴿١٧﴾ |
| 18 మేము నేరస్తుల (పాపాత్ముల) పట్ల ఇలాగే వ్యవహరిస్తాం. | కజాలిక నఫ్‌అ̣లు బిల్ ముజ్‌రిమీన్ (18) | كَذَٰلِكَ نَفْعَلُ بِالْمُجْرِمِينَ ﴿١٨﴾ |
| 19 ధిక్కార వైఖరిని అవలంబించే వారికి ఆ రోజు వినాశం ఖాయం. | వైలుయ్ం యౌమఇజిల్ లిల్ ముకజ్జిబీన్ (19) | وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿١٩﴾ |
| 20 ఏమిటి, మేము మిమ్మల్ని అల్పమైన నీళ్లతో (వీర్యబిందువుతో) సృష్టించలేదా? | అ లమ్ నఖ్‌లుక్కుమ్ మిమ్ మాఇమ్ మహీన్ (20) | أَلَمْ نَخْلُقكُّم مِّن مَّاءٍ مَّهِينٍ ﴿٢٠﴾ |
| 21 ఆ తరువాత దానిని ఒక పటిష్ఠమైన, సురక్షితమైనచోట ఉంచాము– | ఫ జఅ̣ల్‌నాహు ఫీ ఖరారిమ్ మకీన్ (21) | فَجَعَلْنَاهُ فِي قَرَارٍ مَّكِينٍ ﴿٢١﴾ |
| 22 ఒక నిర్ణీత కాలం వరకు. | ఇలా ఖదరిమ్ మఅ̣లూమ్ (22) | إِلَىٰ قَدَرٍ مَّعْلُومٍ ﴿٢٢﴾ |
| 23 మేము తగురీతిలో లెక్కవేశాము. ఆహా! మేము ఎంత ఖచ్చితంగా లెక్కించే శక్తి గలవారమో! | ఫ ఖదర్‌నా ఫ నిఅ̣మల్ ఖాదిరూన్ (23) | فَقَدَرْنَا فَنِعْمَ الْقَادِرُونَ ﴿٢٣﴾ |
| 24 ధిక్కార వైఖరిని అవలంబించే వారికి ఆ రోజు వినాశం ఖాయం. | వైలుయ్ం యౌమఇజిల్ లిల్ ముకజ్జిబీన్ (24) | وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٢٤﴾ |
| 25 ఏమిటీ, మేము భూమిని తనలో ఇమిడ్చుకునేదిగా చేయలేదా? | అ లమ్ నజ్‌అ̣లిల్ అర్‌ద్వ కిఫాతా (25) | أَلَمْ نَجْعَلِ الْأَرْضَ كِفَاتًا ﴿٢٥﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| **26** సజీవ మరియు నిర్జీవ స్థితుల్లో. | అహ్యాఅన్ఁ వ అమ్వాతా (26) | أَحْيَاءً وَأَمْوَاتًا ﴿٢٦﴾ |
| **27** ఇంకా, మేమందులో ఎత్తయిన, బ్రహ్మాండమైన పర్వతాలను ప్రతిష్ఠించాము. మీ దాహాన్ని తీర్చే మంచి నీరును మీకు త్రాపాము. | వ జఅల్నా ఫీహా రవాసియ షామిఖాతిన్ఁ వ అస్కైనాకుమ్ మాఅన్ఁ ఫురాతా (27) | وَجَعَلْنَا فِيهَا رَوَاسِيَ شَامِخَاتٍ وَأَسْقَيْنَاكُم مَّاءً فُرَاتًا ﴿٢٧﴾ |
| **28** ధిక్కార వైఖరిని అవలంబించే వారికి ఆ రోజు వినాశం ఖాయం. | వైలుయ్ఁ యౌమఇజిల్ లిల్ ముకజ్జిబీన్ (28) | وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٢٨﴾ |
| **29** "మీరు ధిక్కరిస్తూ ఉన్న ఆ నరకం వైపే పదండి!" | ఇన్ఁ త్వలిఖూ ఇలా మా కున్ఁ తుమ్ బిహీ తుకజ్జిబూన్ (29) | انطَلِقُوا إِلَىٰ مَا كُنتُم بِهِ تُكَذِّبُونَ ﴿٢٩﴾ |
| **30** "మూడు పాయలుగా చీలిన ఆ నీడ వైపు పదండి!!" | ఇన్ఁ త్వలిఖూ ఇలా జ్విల్లిన్ఁ జీ త్సలాత్సి షుఅబ్ (30) | انطَلِقُوا إِلَىٰ ظِلٍّ ذِي ثَلَاثِ شُعَبٍ ﴿٣٠﴾ |
| **31** నిజానికి అది మీకు నీడనూ ఇవ్వదు, అగ్ని జ్వాలల నుండి మీకు రక్షణనూ ఇవ్వదు. | లా జ్వలీలిన్ఁ వలా యుగ్నీ మిన ల్లహబ్ (31) | لَّا ظَلِيلٍ وَلَا يُغْنِي مِنَ اللَّهَبِ ﴿٣١﴾ |
| **32** నిశ్చయంగా నరకం మేడలు, మిద్దెలంతటి నిప్పు రవ్వలను విసురుతుంది. | ఇన్నహా తర్మీ బి షరరిన్ఁ కల్ కస్వ్ర్ (32) | إِنَّهَا تَرْمِي بِشَرَرٍ كَالْقَصْرِ ﴿٣٢﴾ |
| **33** అవి పసుపుపచ్చని ఒంటెల మాదిరిగా ఉంటాయి. | కఅన్నహూ జిమాలాతున్ఁ స్వుఫ్ర్ (33) | كَأَنَّهُ جِمَالَتٌ صُفْرٌ ﴿٣٣﴾ |
| **34** ధిక్కార వైఖరిని అవలంబించే వారికి ఆ రోజు వినాశం ఖాయం. | వైలుయ్ఁ యౌమఇజిల్ లిల్ ముకజ్జిబీన్(34) | وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٣٤﴾ |
| **35** ఆ రోజు వారు మాట్లాడనూ లేరు. | హాజా యౌము లా యన్ఁతిఖూన్ (35) | هَٰذَا يَوْمُ لَا يَنطِقُونَ ﴿٣٥﴾ |
| **36** సంజాయిషీ ఇచ్చుకునే అనుమతి కూడా వారికి ఇవ్వబడదు. | వలా యుఅజను లహుమ్ ఫ యఅతజిరూన్ (36) | وَلَا يُؤْذَنُ لَهُمْ فَيَعْتَذِرُونَ ﴿٣٦﴾ |
| **37** ధిక్కార వైఖరిని అవలంబించే వారికి ఆ రోజు వినాశం ఖాయం. | వైలుయ్ఁ యౌమఇజిల్ లిల్ ముకజ్జిబీన్(37) | وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٣٧﴾ |
| **38** ఇది నిర్ణయ దినం. (దీని కోసం) మేము మిమ్మల్నీ, మీ పూర్వీకులందరినీ సమీకరించాము. | హాజా యౌముల్ ఫస్వ్లి జమఅ్ నాకుమ్ వల్ అవ్వలీన్ (38) | هَٰذَا يَوْمُ الْفَصْلِ جَمَعْنَاكُمْ وَالْأَوَّلِينَ ﴿٣٨﴾ |
| **39** మరి మీరు నా నుండి (తప్పించుకునే) ఎత్తుగడ ఏదైనా వేయదలిస్తే వేయండి. | ఫ ఇన్ఁ కాన లకుమ్ కైదున్ఁ ఫ కీదూన్ (39) | فَإِن كَانَ لَكُمْ كَيْدٌ فَكِيدُونِ ﴿٣٩﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| 40 ధిక్కార వైఖరిని అవలంబించే వారికి ఆ రోజు వినాశం ఖాయం. | వైలుయ్ం యౌమఇజిల్ లిల్ ముకజ్జిబీన్ (40) | وَيْلٌ يَوْمَئِذٍ لِلْمُكَذِّبِينَ ﴿٤٠﴾ |
| 41 నిశ్చయంగా దైవభీతిపరులు చల్లని నీడలలో, (సల్లగ సాగే) సెలయేరుల మధ్య ఉంటారు. | ఇన్నల్ ముత్తకీన ఫీ జిలాలివ్ం వ ఉయూన్ (41) | إِنَّ الْمُتَّقِينَ فِي ظِلَالٍ وَعُيُونٍ ﴿٤١﴾ |
| 42 ఇంకా, తాము మెచ్చిన పండ్లు ఫలాల మధ్య (హాయిగా) ఉంటారు. | వ ఫవాకిహ మిమ్మా యష్తహూన్ (42) | وَفَوَاكِهَ مِمَّا يَشْتَهُونَ ﴿٤٢﴾ |
| 43 "మీరు చేసుకున్న కర్మలకు ప్రతిఫలంగా హాయిగా తినండి, త్రాగండి" (అని వారితో అనబడు తుంది). | కులూ వష్రబూ హనీఅమ్ం బిమా కున్ంతుమ్ తత్మలూన్ (43) | كُلُوا وَاشْرَبُوا هَنِيئًا بِمَا كُنْتُمْ تَعْمَلُونَ ﴿٤٣﴾ |
| 44 నిశ్చయంగా మేము సదాచార సంపన్నులకు ఇటువంటి ప్రతి ఫలాన్నే ఇస్తాము. | ఇన్నా కజాలిక నజ్జిల్ ముహ్సినీన్ (44) | إِنَّا كَذَٰلِكَ نَجْزِي الْمُحْسِنِينَ ﴿٤٤﴾ |
| 45 ధిక్కార వైఖరిని అవలంబించే వారికి ఆ రోజు వినాశం ఖాయం. | వైలుయ్ం యౌమఇజిల్ లిల్ ముకజ్జిబీన్ (45) | وَيْلٌ يَوْمَئِذٍ لِلْمُكَذِّبِينَ ﴿٤٥﴾ |
| 46 (ఓ ధిక్కార జనులారా! మీరు (ప్రాపంచిక జీవితంలో) అంతో ఇంతో తినండి, లబ్దిని పొందండి. మీరెలాగూ నేరస్థులే. | కులూ వ తమత్తఊ కలీలన్ ఇన్నకుమ్ ముజ్రిమూన్ (46) | كُلُوا وَتَمَتَّعُوا قَلِيلًا إِنَّكُمْ مُجْرِمُونَ ﴿٤٦﴾ |
| 47 ధిక్కార వైఖరిని అవలంబించే వారికి ఆ రోజు వినాశం ఖాయం. | వైలుయ్ం యౌమఇజిల్ లిల్ ముకజ్జిబీన్ (47) | وَيْلٌ يَوْمَئِذٍ لِلْمُكَذِّبِينَ ﴿٤٧﴾ |
| 48 (దైవ సన్నిధిలో) "వినయపూర్వ కంగా తలవంచండి" అని వారితో అన్నప్పుడు వారు తలవంచరు. | వ ఇజా కీల లహుము ర్కఊ లా యర్కఊన్ (48) | وَإِذَا قِيلَ لَهُمُ ارْكَعُوا لَا يَرْكَعُونَ ﴿٤٨﴾ |
| 49 ధిక్కార వైఖరిని అవలంబించే వారికి ఆ రోజు వినాశం ఖాయం. | వైలుయ్ం యౌమఇజిల్ లిల్ ముకజ్జిబీన్ (49) | وَيْلٌ يَوْمَئِذٍ لِلْمُكَذِّبِينَ ﴿٤٩﴾ |
| 50 ఇక ఈ (ఖుర్ఆన్) విషయం తరువాత వారు విశ్వసించటానికి ఏం ఉంది(ట)? | ఫ బి అయ్యి హదీసిమ్ం బఅ్దహూ యుఅ్మినూన్ (50) | فَبِأَيِّ حَدِيثٍ بَعْدَهُ يُؤْمِنُونَ ﴿٥٠﴾ |